GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్




సంపుటి : 7 | సంచిక : 331 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 10-06-2025 | పేజీలు : 3

# ప్లీజ్ కాస్త అర్థం చేసుకోండి



## అలకలు.. బుజ్జగింపులు..

## కాంగ్రెస్‌లో చల్లారని మంత్రివర్గ మంటలు

• సుదర్శన్ రెడ్డి ఇంటికెళ్లిన మీనాక్షి

**టి మీడియా, జూన్ 9, హైదరాబాద్ బ్యూరో:**

ఒకవైపు సంతోషం, మరోవైపు అలకలు, ఇంకోవైపు బుజ్జగింపులు.. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ తర్వాత కాంగ్రెస్ పార్టీలో భిన్న వాతావరణం కనిపిస్తోంది. మంత్రి పదవులు దక్కిన వారు అధిష్ఠాన పెద్దలను, రాష్ట్ర నాయకులను కలిసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పదవులపై భారీగా ఆశలు పెట్టుకున్న సీనియర్లు మాత్రం బుజ్జగింపులతో కాస్త మెత్తబడినా అలక మాత్రం వీడలేదని తెలుస్తోంది. ఎమ్మెల్యేలు.. సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి.. పదవులను ఆశించి భంగపడ్డారు. మంత్రి పదవులు ఆశించిన సీనియర్లకు నిరాశ ఎదురవ్వడంతో బుజ్జగింపులకు దిగారు కాంగ్రెస్ ముఖ్య నేతలు. కొందరికి పార్టీ పదవుల ఆఫర్‌తో పాటు.. మరో మూడు బెర్తులు ఖాళీ ఉండటంతో.. అందులో అవకాశం ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది.

వీరితో.. మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్‌గౌడ్ చర్చించి.. అందరికీ సర్ది చెప్పారు. మొదట బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డే బుజ్జగింపులకు అంగీకరించి.. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ప్రకటించారు. కట్ చేస్తే.. ఇవాళ ఆయన అనుచరులు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేపు బోధన్ బంద్‌కు పిలుపునిచ్చారు. మంత్రి పదవి రాలేదని అసంతృప్తిలో ఉన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మంత్రి శ్రీధర్‌బాబు కలిశారు. పదేళ్లు మల్‌రెడ్డి పార్టీ కోసం ఎంతో పనిచేశారని, ఈ అంశం సీఎం దృష్టిలో ఉందని, అధిష్ఠానం కూడా మల్‌రెడ్డిని గుర్తిస్తుందని భరోసా ఇచ్చారు మంత్రి శ్రీధర్‌బాబు.

### సుదర్శన్ రెడ్డి ఇంటికెళ్లిన మీనాక్షి

కొత్త మంత్రుల పేర్లు అనౌన్స్ కాగానే.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రంగంలోకి దిగారు. రాజీనామా చేస్తానని కార్యకర్తల దగ్గర చర్చించిన.. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇంటికెళ్లి బుజ్జగించారు మీనాక్షి నటరాజన్. మీ సేవలను పార్టీ గుర్తిస్తుందని మీనాక్షి నచ్చజెప్పడంతో అలక వీడారు. పార్టీకి విధేయుడిగా ఉంటానని.. హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అన్నారు సుదర్శన్‌రెడ్డి. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావును సైతం కన్విన్స్ చేశారు మీనాక్షి నటరాజన్. రాబోయే రోజుల్లో అవకాశం దక్కుతుందని చెప్పడంతో అసంతృప్తి వీడారు ఎమ్మెల్యే. రాజగోపాల్‌రెడ్డితోనూ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. మీనాక్షి నటరాజన్, మంత్రి వివేక్ రాజగోపాల్ రెడ్డిని బుజ్జగించారు. హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల నుంచి మంత్రులు ఎవ్వరూ లేకపోవడంతో.. ఈసారి మంత్రివర్గంలో పక్కాగా చోటు దక్కుతుందనుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యాడు. అనుచరులతో చర్చించి.. మీడియా ముందుకు వచ్చేందుకు రెడీ అవ్వగా.. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు. మీనాక్షి నటరాజన్ మల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి నచ్చ జెప్పారు. పార్టీని కాపాడుకోవాలన్నదే తమ తాపత్రయం అన్నారు మల్ రెడ్డి. కాంగ్రెస్ అంటేనే ప్రజాస్వామ్యం ఎక్కువ.. మంత్రివర్గంపై భారీ ఆశలు పెట్టుకున్న సీనియర్లు.. ప్రస్తుత బుజ్జగింపులకు ఓకే అన్నా.. మున్ముందు ఎలా రియాక్ట్ అవుతారన్నది చూడాలి.

### ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి..

ముగ్గురికి మంత్రి పదవులు దక్కడం.. వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి ఏ శాఖలు ఇవ్వబోతున్నారు?.. అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సీఎం దగ్గర శాఖలు కేటాయిస్తారా?. ఇతర మంత్రులకు తగ్గించి.. ఈ ముగ్గురికి కేటాయిస్తారా అన్నది సస్పెన్స్‌గా మారింది.. దీనిపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లరు. మంత్రుల శాఖలు, పార్టీ పదవుల పై చర్చించనున్నారు. మొత్తంగా హైకమాండ్ నిర్ణయం ఎలా ఉండబోతుంది?. ఎవరికి ఏ శాఖలు దక్కబోతున్నాయి అనేది ఎదురు చూడాల్సిందే..



# కుళ్లిపోయిన చికెన్‌తో బిర్యాని

• డిప్యూటీ మేయర్ ఆకస్మిక తనిఖీలు

**టి మీడియా, జూన్ 9, హైదరాబాద్ బ్యూరో:**



హైదరాబాద్ నగరంలో నాణ్యత ప్రమాణాలు పాటించని హోటల్లు రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్‌లపై ఆకస్మిక తనిఖీలు చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆదేశించారు. తార్నాక చౌరస్తా వద్ద ఉన్న డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో కుళ్లిపోయిన చికెన్ ఉపయోగించి బిర్యానీ ప్రజలకు అందిస్తుండడంతో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి స్పందించి, రెస్టారెంట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పాత, అన్ హైజినిక్ ఆహార పదార్థాలు గుర్తించి, రెస్టారెంట్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులతో మాట్లాడిన డిప్యూటీ మేయర్ గారు, డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో ఉన్న అన్ని నాన్-హైజినిక్ పదార్థాలపై వెంటనే ఇన్స్పెక్షన్ చేయించి, కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. "ఆహార నాణ్యతకు దూరమైన అన్ని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా నగర ప్రజల ఆరోగ్యం, భద్రతను కాపాడటానికి మేము కట్టుబడి ఉన్నాము. హోటల్స్, రెస్టారెంట్ల యజమానులు తగిన నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు. అలాగే నగరంలోని అన్ని రెస్టారెంట్లు, హోటల్స్, టిఫిన్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో కీలకమని తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు లక్ష్యం

**మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

**టీ మీడియా, జూన్ 9, మెదక్ జిల్లా ప్రతినిధి :**



హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) సోమవారం సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి డిపిఓ యాదయ్య,సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు

మిగతా 3లో..

# ఫేక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు

• ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దందా
• ఆలస్యంగా బయటపడిన నకిలీ పోలీస్ స్టేషన్

**టీ మీడియా, జూన్ 8 ,ఢిల్లీ బ్యూరో :**



బిహార్‌లో ఓ వ్యక్తి నకిలీ పోలీస్ స్టేషన్? ఏర్పాటు చేసి, ఒక సంవత్సరం పాటు యథేచ్ఛగా దందాలు చేసిన సంచలనాత్మకమైన కేసు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతేకాదు సదరు నిందితుడు స్థానిక యువతకు ఉద్యోగులు ఇప్పిస్తానని చెప్పి లక్షలాది రూపాయలు దోచుకున్నట్లు తెలిస్తోంది. ఇంతకీ ఏం జరిగిదంటే?బిహార్?లోని పూర్ణియా జిల్లాలోని మోహని గ్రామంలో రాహుల్ కుమార్ షా అనే వ్యక్తి నకిలీ పోలీస్? స్టేషన్ తెరిచాడు. ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఆ గ్రామంలోని యువత నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేశాడు. ముఖ్యంగా 'గ్రామీణ రక్షా దళ్' రిక్రూట్?మెంట్? పేరుతో కానిస్టేబుల్?, చౌకీదార్?ల నియామకాలు చేపట్టాడు. ఇందుకోసం స్థానిక యువత నుంచి రూ.2500 నుంచి రూ.5000 వరకు వసూలు చేశాడు. అంతేకాదు వారికి ఉద్యోగాలు ఇచ్చి, వారితో పెట్రోలింగ్ చేయించడం, మద్యం అక్రమ రవాణా దందాలు చేయించడం లాంటివి చేయించాడు. ఇదంతే కస్బా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఏడాదిగా జరుగుతోంది. అయితే ఈ విషయం బయటకు రావడంతో రాహుల్ కుమార్ షా పరారీ

మిగతా 3లో..



# ముగిసిన హరీశ్ రావు విచారణ

## బ్యారేజీల నిర్మాణంపై ప్రశ్నలు

**టి మీడియా, జూన్ 9, హైదరాబాద్ బ్యూరో:**

మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే కాళేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణం రీడిజైనింగ్ చేసినట్లు మాజీ మంత్రి హరీశ్? రావు జిస్టిస్? పీసీ ఘోష్ కమిషన్?కు తెలిపారు. సోమవారం ఉదయం కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జిస్టిస్? పీసీ ఘోష్ కమిషన్ ముందు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్? రావు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఈ విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ఈ విచారణ కమిషన్‌ను నియమించింది.

### అందుకే రీడిజైనింగ్ చేశాం

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలు, బడ్జెట్? నిధులపై కమిషన్ మాజీ మంత్రిని ప్రశ్నించింది. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను హరీశ్ రావు వివరించారు. మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే రీడిజైనింగ్ చేసినట్లు ఆయన కమిషన్?కు తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేశారని, వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని కమిషన్?కు చెప్పారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని అన్నారు. అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం ఉందని తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థలం మార్పు ఇంజినీర్ల సూచన మేరకే జరిగింది. ప్రాజెక్టుల స్థలాల మార్పు గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో జరిగింది. ప్రాజెక్టుకు రుణసేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.' అని కమిషన్?కు హరీశ్? రావు వివరించారు. కాళేశ్వరం నిర్మాణ సమయంలో నీటి పారుదలశాఖ మంత్రిగా హరీశ్‌రావు ఉన్నారు. ఈక్రమంలో ప్రాజెక్టు విధాన, ఆర్థికపరమైన అంశాలపై ఆయన్ను కమిషన్ ప్రశ్నిస్తోంది. గత ప్రభుత్వంలో కీలకమైన కేసీఆర్, హరీశ్‌రావు విచారణకు హాజరు కావాలని కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసింది. తాజాగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను విచారించింది. ఎల్లుండి మాజీ సీఎం కేసీఆర్ కమిషన్? ముందు హాజరు కావాల్సి ఉంది.

# శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ కసరత్తు

• హైకమాండ్‌తో సీఎం సంప్రదింపులు
• పెద్దలతో చర్చించిన తర్వాతే నిర్ణయం

**టీ మీడియా, జూన్ 8 ,ఢిల్లీ బ్యూరో :**



రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై ఎప్పటి నుంచో నెలకొన్న ఉత్కంఠకు నిన్నటితో తెరపడింది. ఇప్పుడు మంత్రులకు శాఖలు కేటాయింపు, శాఖల మార్పుల, చేర్పులపైనే పార్టీలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పెద్దలతో సమావేశమై చర్చించిన తరువాత హైకమాండ్ ఇచ్చే సలహాలు, సూచనలతో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై కసరత్తు : మంత్రుల శాఖల మార్పులు-చేర్పులు, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై ఈ రాత్రికి లేదా మంగళవారం స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రులకు సంబంధించి పూర్తి వివరాలతో మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలను కలువనున్నట్లు తెలుస్తోంది. మంత్రులు సమర్థవంతమైన పాలన అందిస్తూ పనితీరు మెరుగుపరుచుకోవడంతో పాటు ప్రజలకు వేగవంతమైన సేవలు అందించొచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి మంత్రివర్గ విస్తరణతో మంత్రుల సంఖ్య 15కు చేరింది. కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, గడ్డం వివేక్‌లకు శాఖలు కేటాయించాల్సి ఉంది. కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడిన తరువాత సీఎం వారికి శాఖలు కేటాయించనున్నారు. గడిచిన పది రోజులుగా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, పోటీ చేసిన నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పనితీరు, పార్టీ స్థితిగతులు, మంత్రులు పని తీరు, ఇతర పార్టీల బలాబలాలు, నాయకుల మధ్య విభేదాలు తదితర అంశాలపై ఆరా తీశారు. చాలా మంది ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు మంత్రుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

**శాఖల మార్పులు జరగనున్నాయా?**

స్థానికంగా కూడా అధికారులు సక్రమంగా పలకడం లేదని, పేరుకే కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్‌ఎస్ వాళ్లకే పనులు అవుతున్నాయని కొన్ని నియోజకవర్గాలకు చెందిన నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి వర్గ విస్తరణ జరిగినందున సీఎం కొత్తగా మంత్రివర్గంలోకి

మిగతా 3లో..

# ఏ రహదారి నిర్మాణం ఆలస్యం కాకూడదు

**రహదారుల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**టీ మీడియా, జూన్ 8 , అమరావతిబ్యూరో :**



రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని తేల్చి చెప్పారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన రహదారి ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1040 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు. సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఇకపై ఏ రోడ్డు నిర్మాణమూ ఆలస్యం కాకూడదని సీఎం స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కిలోమీటర్ల రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. ఏపీలో మొత్తం 8744 కిలోమీటర్ల వరకు రహదారులు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. వీటిలో 4406 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్‌ఏఐ రహదారులు, పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కిలోమీటర్ల రోడ్లు, ఎన్‌హెచ్ (ఆర్?అండ్?బీ) కింద 3697 కిలోమీటర్ల రోడ్లు ఉన్నట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3483 కిలోమీటర్ల వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడించారు. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నట్లు తెలియజేశారు. వీటిలో ఎన్‌హెచ్‌ఏఐ కింద 1392 కిలోమీటర్ల రహదారులు, 2091 కిలోమీటర్ల ఎంవోఆర్‌టీహెచ్ రోడ్లు ఉన్నాయని ముఖ్యమంత్రికి వివరించారు. గుంతలు లేని రహదారులు కోసం గతేడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 19,475 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంతలన్ని పూడ్చి మరమ్మతులు పూర్తైనట్లు చెప్పారు. మిగిలిన రోడ్ల మరమ్మతులను జూలై 31 నాటికి పూర్తి కానున్నాయని అధికారులు వెల్లడించారు.

# పెరిగిన భూగర్భ జలమట్టం



• మే నెలలో అకాల వర్షాల్లే కారణం

**టీ మీడియా, జూన్ 9, హైదరాబాద్ బ్యూరో:**

ముందుగానే వచ్చిన నైరుతి రుతు పవనాలతో ప్రారంభం అయిన వానలకు భూగర్భం చల్లబడింది. మండుటెండలతో అడుగంటుతున్న గత నెలలో తెలంగాణ రాష్ట్ర సగటు భూగర్భ జల మట్టం 0.30 మీటర్లు పెరిగింది. గత సంవత్సరం మే నెలతో పోల్చితే 18 జిల్లాల్లో పెరుగుదల నమోదు అయింది. తెలంగాణ భూగర్భ జల వనరుల శాఖ ఈ మేరకు నివేదిక విడుదల చేసింది.మే నెలలో అరుదుగా : సాధారణంగా భూగర్భ జలాలు ఈ నెల నుంచి అక్టోబరు నెల వరకు పెరుగుతాయి. అక్కడి నుంచి ఒకటి 2 నెలలు నిలకడగా కొనసాగి ఆ తర్వాత క్రమంగా లోతుకు వెళ్తాయి. ఐతే, ఈ సంవత్సరం గత నెల రెండో వారం చివర నుంచి వాతావరణం చల్లబడింది. ఉష్ణోగ్రతలు కూడా తార స్థాయిలో లేవు. దీంతో పాటు చాలా అరుదుగా ఎండాకాలం ముగియకుండానే రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించి వానలు కురిశాయి. భూగర్భ జల ఉపయోగం తగ్గడంతో పాటు వానలు కురవడం కారణంగా క్రమంగా నీటిమట్టం పైకి రావడం మొదలైంది. గత నెలలో ఇది చాలా అరుదు అని నిపుణులు అంటున్నారు.మే నెల రాష్ట్ర సరాసరి నీటి మట్టం 10.06 మీటర్లు. 2025 మే నెలలో ఇది 10.36 మీటర్లు. అంటే 0.30 మీటర్లు పెరిగింది.గత సంవత్సరంతో పోల్చితే గత నెలలో 18 జిల్లాల్లో నీటిమట్టం పెరుగుదల ఉండగా భూపాలపల్లిలో అత్యధికంగా 3.05 మీటర్ల పెరుగుదల నమోదు అయ్యింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 2.74, సూర్యాపేటలో 1.70, నల్గొండలో 2.32 మీటర్లు పెరిగింది. హనుమకొండ, హైదరాబాద్ లలో అత్యల్పంగా 0.17 మీటర్లు మాత్రమే పెరుగుదల రికార్డు అయింది.గత సంవత్సరం మేతో పోల్చితే ఈ సంత్సరం మే నెలలో 15 జిల్లాల్లో తగ్గుదల నమోదు అయింది. అత్యధికంగా సంగారెడ్డి జిల్లాలో 1.61, వరంగల్‌లో 0.04 మీటర్ల లోతుకు నీటిమట్టం పడిపోయింది. అయితే, ఈ సంవత్సరం ఏప్రిల్ కన్నా మే నెలలో మాత్రం ఈ జిల్లాల్లో భూగర్భ జలాలు పైకి వచ్చాయి. ఈ సంవత్సరం భూగర్భ జలాల పురోగతి బాగుంటుందని తెలంగాణ రాష్ట్ర భూగర్భ జల వనరుల శాఖ డైరెక్టర్ లక్ష్మా తెలిపారు.32 % ఎక్కువగా వానలు : 2024–2025 నీటి సంవత్సరంలో (జూన్ నుంచి మే) 32 % ఎక్కువగా వానలు పడ్డాయి. రాష్ట్ర సాధారణ వార్షిక వర్షపాతం 919 మి.మీటర్లకు గాను 1,216 మి.మీటర్లు అంటే 32 శాతం ఎక్కువగా నమోదు అయింది. తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువ వర్షపాతం నమోదు అయిన జిల్లా నారాయణపేట. ఈ జిల్లా సాధారణ వర్షపాతం 618.9 మి.మీటర్లు కాగా 1,184.1 మి.మీటర్లు (91 %) నమోదు అయింది. వనపర్తిలో80%,మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాలలలో 71 % చొప్పున, నాగర్‌కర్నూల్‌లో 58%నమోదయింది.మహబూబాబాద్ జిల్లాలో 49 % ఎక్కువగా వర్షాలు పడ్డాయి. అతి తక్కువగా ఆదిలాబాద్‌లో 11 % వర్షపాతం నమోదయింది. మరోవైపు తెలంగాణలో సగటున 116 రోజులు వర్షం కురిసింది. అత్యధిక రోజులు వర్షం కురిసిన జిల్లాలలో కుమురంభీం ఆసిఫాబాద్ మొదటి స్థానంలో ఉంది. ఈ జిల్లాలో 101 రోజులు వానలు పడ్డాయి. ములుగు జిల్లాలో 99 రోజులు, మహబూబాబాద్‌లో 97, వరంగల్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెంలలో 92 రోజుల చొప్పున రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో 91 రోజుల చొప్పున వాన కురిసింది.

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి

• కలెక్టర్‌కు వినతి



**టీ మీడియా, జూన్ 9, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో మున్సిపల్ మురుగు కాలువలపై అక్రమంగా అక్రమించి నిర్మించిన దుకాణాలను వెంటనే కూల్చివేయాలని టాపిక్ సమస్యను పరిష్కరించాలని ఫుట్పాత్ ఏర్పాటు చేసి కాలినడకన వెళ్లే వాళ్లకు సౌకర్యం కల్పించాలని , దీనివల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ఈ ప్రాంతంలో హాస్పిటల్స్ ఉండటం వల్ల అనారోగ్యంగా వచ్చినటువంటి రోగులకు ట్రాఫిక్ లో ఇరుక్కుపోవడం వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉన్నది ఒక్కొక్కసారి తీవ్ర అనారోగ్యంగా ఎమర్జెన్సీలో ఉన్నటువంటి పేషెంట్లు జిల్లా ఆస్పత్రికి వెళ్లాలన్నా లేదా హైదరాబాదుకు వెళ్లాలన్న కర్నూలుకు వెళ్లాలన్న ఈ రోడ్డు నుంచే పోవాల్సి వచ్చినప్పుడు పేషెంట్లు ఒక్కొక్కసారి మధ్యలోనే చనిపోయేటువంటి దుస్థితి ఏర్పడుతుంది.కాబట్టి భవిష్యత్ తరాలకు గాని ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలంటే వెంటనే ఈ షాపులను కుల్చివేసి మున్సిపల్ చట్టాలు ఇచ్చే చర్య తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ బృందం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే విచారణ చేపడతామని సదరు స్థలాన్ని పరిశీలిస్తామని తప్పు చేసిన వారిపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన ఎలాంటి చర్య ఇప్పటివరకు తీసుకోలేదు. కాబట్టి కలెక్టర్ చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలనిడిమాండ్చేయడంజరిగిందికార్యక్రమంలో బిసిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు, అమడబాకుల రామన్ గౌడ్, ఏర్పుల తిరుపతియాదవ్, బీసీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ బాబు, దేవేందర్ గౌడ్ , బి సి ఎఫ్ పట్టణ కార్మిక విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెం, వనపర్తి పట్టణ అభివృద్ధి సంఘం నాయకులు పుట్టపాకుల బాలు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలకార్మికులం..!



కామాంధులు తిని వదిలేసిన చిదిమేసిన
ఎంగిలి విస్తరాకులం మేము
మేము అనాథ బాలకార్మికులం..!
బ్రతుకు కోసం మెతుకుకోసం పోరాటం చేస్తున్న
ఆరవ పంచభూతమైన
ఆకలికి వారసులం మేము
మేము అనాథ బాలకార్మికులం..!

రోజంతా మస్తు పని చేస్తాం...కడుపును పస్తులు
ఉంచుతాం...
వెట్టిచాకిరి చేస్తున్న భావిభారత పౌరులం మేము
మేము అనాథ బాలకార్మికులం..!

సమాజంలో తన్నులు తిట్లు అవార్డులు పొందిన
ఉదయిస్తున్న సూర్యులం మేము
మేము అనాథ బాలకార్మికులం..!
ఇరానీ హొటల్ నుండి ఇటుకల బట్టిల వరకు అంతట కట్టు బానిసలమై
జీవనోపాధి కోసం
బాల్యాన్ని బలిపశువులుగా చేస్తూ...
మోములో మోదమంటే ఎరగనోల్లం మేము
మేము అనాథ బాలకార్మికులం..!
మేము అనాథ బాలకార్మికులం..!
బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం!
బంగరు భవితకు బాటలు వేద్దాం!!
ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12) సందర్భంగా..బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి మనం అంతా కలిసి పనిచేయాలని ముఖ్యంగా ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని కోరుకుంటూ..వారికి మంచి రోజులు రావాలని కోరుకుంటూ...

**రచన : మంజుల పత్తిపాటి (కవయిత్రి)**
**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్.**
**యాదాద్రి భువనగిరి జిల్లా,**
**తెలంగాణ రాష్ట్రం.**
**చరవాణి 9347042218.**

# మానవత్వం చాటుకున్న జగ్గారెడ్డి

• భారీ ఆర్థిక సాయం!



**టి మీడియా, జూన్ 9,సంగారెడ్డి:**

మరోసారి మానవత్వం చాటుకున్నారు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. సంగారెడ్డిలో క్యాన్సర్ పేషెంట్ రాణమ్మను పరామర్శించి, క్యాన్సర్ ట్రీట్మెంట్ కోసం నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో క్యాన్సర్ తో బాధపడే నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. క్యాన్సర్ ట్రీట్మెంట్ లక్షల రూపాయలతో కూడుకున్న వ్యవహారం కావడంతో పేదలు ఆర్థికంగా చితికిపోతున్నరని అన్నారు.సంగారెడ్డి పట్టణంలోనీ సోమేశ్వర వాడకు చెందిన రాణమ్మ బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతుండటంతో ట్రీట్మెంట్ కోసం ఆర్థిక సహాయం నాలుగు లక్షలు అందించినట్లు తెలిపారు. క్యాన్సర్ అనేది ఎవ్వరికీ రావొద్దు, క్యాన్సర్ బాధితులది టెన్షన్ లతో కూడిన జీవితం అని అన్నారు. లక్షల రూపాయల ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో బతకడం కష్టం. ఆ పేషంట్ ట్రీట్మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నా నియోజకవర్గానికి చెందిన ఆర్థిక స్థోమత లేని పేద క్యాన్సర్ పేషెంట్లకు ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నాను అన్నారు జగ్గారెడ్డి.మొన్న సదాశివపేటలో క్యాన్సర్ పేషెంట్‌కు రూ.10 లక్షలు, ఈ రోజు సంగారెడ్డి పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషెంట్‌కు రూ.4 లక్షల ఆర్థిక సహకారం అందించారు. తన వద్దకు ఆరోగ్య సమస్యల ట్రీట్మెంట్ కోసం సహాయం కావాలని ఎంతోమంది వస్తారో.. వారందరికీ కూడా సహాయం అందుతుందని హామీ ఇచ్చారు. ఆర్థిక సాయం అందించి ఇలా మీడియా ముందుకు రావడానికి ప్రధాన కారణం కూడా జగ్గారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎంతో మంది దాతలు ఉన్నారు. క్యాన్సర్ పేషెంట్‌లకు వారి ద్వారా సహాయం దొరుకుతుందనే ఉద్దేశ్యంతో మీడియా ముఖంగా ఆర్థిక సాయం అందించినట్లు జగ్గారెడ్డి వెల్లడించారు.



# భూ భారతి అమలుతో సమస్యలు దూరం

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టీ మీడియా, జూన్ 9, మెదక్ జిల్లా ప్రతినిధి :**

నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు., జిల్లాలోని మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామం భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు.ఈ రెండో విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు జూన్ 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు , ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనల వ్యవసాయ భూములకు ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలు

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టీ మీడియా ,జూన్, 9 మెదక్ జిల్లా ప్రతినిధి:**

సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి సమావేశ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ, భూగర్భ జల శాఖ జిల్లా అటవీ శాఖ వివిధ శాఖల అధికారులతో సౌరగిరి జల వికాసం పథకంపై కలెక్టర్ సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా మెదక్ జిల్లాలో 18 మండలాల్లో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలుకు ఎంపిక చేసిందని అన్నారు. 2025–26సంవత్సరమునకు గాను 85 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. , సంగారెడ్డి, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాలకు నోడల్ జిల్లాగా మెదక్ జిల్లాగా మెదక్ ఎంపికఅయిందన్నారు. ఆర్‌వోఎఫ్ఆర్ పట్టా ఉన్నపోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వల్ల గిరిజనులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ . ఈ భూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో బోరు బావులను త్రవ్వించి, సౌర విద్యుత్ సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు ,వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు.తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని, డ్రిప్ పైపులను, స్ప్రింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంధుల ఆశ్రమలలోఅడ్మిషన్లు

**టీ మీడియా, జూన్ 9, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర వికలాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ అద్వర్యంలో నడపబడుతున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల/కళాశాల, మహబూబ్నగర్ లో నడపబడుచున్నది.2025–26 సం.నకు గాను 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి. 6సం.ల నుండి 14 సం. వరకు వయస్సు కలిగిన 40% అంధత్వము కలిగి సర్టిఫికెట్ను కలిగిన అంధులైన విద్యార్థిని విద్యార్థులు వారి వారి వయస్సునబట్టి పాఠశాల కళాశాల వివిధ తరగతులలో చేరుటకు సీట్లు ఖాళీలు ఉన్నవి. దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ఈ పాఠశాలలో చదువుచున్న అంధులైన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత వసతి, ఉచిత భోజనము, ఒక్కొక్క విద్యార్థికి 4 జతల బట్టలు, ప్రభుత్వము సమకూర్చు అన్నీ వసతులు ఉచితముగా కల్పించబడుచున్నది.అడ్మిషన్లులకు గాను మహబూబ్నగర్ లో నడుస్తున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పిల్లలమర్రి రోడ్ మహబూబ్నగర్ నందు స్వయంగా గాని, ఫోన్ నెంబర్ 9618243794 ద్వారాగాని సంప్రదించవలసిందిగా సూచించడమైనది.

# తిరంగా యాత్రను జయప్రదం చేయండి

**టీ మీడియా ,జూన్ 8 ,అమరచింత :**




ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా స్థానిక జడ్పీ హైస్కూల్ నుండి తిరంగా యాత్రను ప్రారంభించారు. దేశ రక్షణ త్రివిధ దళాల అధికారులకు, ఉగ్ర ముక్కలను హతమార్చిన సైనికులకు సంఘీభావంగా స్ఫూర్తిదాయకంగా ఈ యాత్ర విజయవంతమైందని ఆమె తెలిపారు. అమరచింత మండలంలోని యువకులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, దేశాభిమానులు, పట్టణంలోని యువ సంఘం సభ్యులు, క్రీడాకారులు ఈ యాత్ర లో పాల్గొన్నారు.

# దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించండి

• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టీ మీడియా ,జూన్ 9 ,మెదక్ జిల్లా ప్రతినిధి :**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన 50 ఫిర్యాదులను, వినతులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లు స్వీకరించారు. ధరణి 23, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు –02, రుణమాఫీ –02,ఇతర సమస్యల–23 మొత్తం– 50 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజే యాలన్నారు.ఈ కార్యక్రమంలో , అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

**టీ మీడియా, జూన్ 9, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని బేకరీ గడ్డ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. జిహెచ్ఎంసి ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 29,00,000 రూ మంజూరు చేయించి రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, 126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్, కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# రణరంగంగా మారిన భూభారతి సదస్సు

• తహశీల్దారును చుట్టుముట్టిన రైతన్నలు



**టీ మీడియా ,జూన్ 9, మెదక్ జిల్లా ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో తహశీల్దారు ను చుట్టుముట్టిన రైతన్నలు గ్రామ రైతులు గత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలను. ధరణి పేరుతో మా పట్టాలను తీసివేయడం జరిగింది ఇట్టి పట్టాలను ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతిలో మా పట్టాలు మాకు ఇవ్వాలని కోరుతూ ధర్నాకు దిగడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇచ్చిన పట్టా పాస్ బుక్కులు కొంతమందికి మాత్రమే పట్టా పాస్ బుక్కులు ఇవ్వడం జరిగింది మరికొంతమందికి రైతులకు పట్టాలు ఇవ్వకుండా అన్యాయం మోసం చేశారు మిగిలిన రైతులకు కూడా పట్టా పాస్ బుక్కులు క్షణమే ఇవ్వాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఫారెస్ట్ అధికారులు సర్వేకు వస్తే కొంతమంది బడా నాయకులు పెత్తందారులు లీడర్లు వాళ్లకు అనుకూలంగా 404.భూమిని సర్వే చేయించుకుని వాళ్లకు ఉన్న భూమిని కాకుండా మరింత ఎక్కువ భూమిని పట్టా చేసుకోవడం జరిగింది అని రైతులు వాపోయారు ఇప్పటికైనా మా పట్టాలు మాకు ఇవ్వకపోతే ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆర్డీఓ ఆఫీస్ ముందు కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని ఎమ్మార్వో ను. రైతులు నిలదీయడంతో భూభారతి కార్యక్రమం రణరంగంగా మారింది వెంబడే పోలీస్ అధికారీ కానిస్టేబుల్ నర్సింలు కల్పించుకొని రైతులకు నచ్చజెప్పడంతో భూభారతి కార్యక్రమం యధావిధిగా కొనసాగించడం జరిగిందిఇప్పటికైనా 404 గల సర్వే నంబర్ భూమిలో గ్రామంలో ఉన్న రైతులకు ఎంతమందికి పట్ట బాస్ బుక్కులు ఇచ్చారో తెలపాలని వారు అధికారులు మొరపెట్టుకున్నారు ఇంకాఎంతమందికి ఇవ్వాల్సి ఉందో కూడా చెప్పాలని నీలదియడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సీనియర్ అసిస్టెంట్ వినయ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, గజగట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ కందుకూరి మీనా రవీందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుల చంద్రశేఖర్, ప్రవీణ్,కార్యాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫేక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి...)

అయ్యాడు. అతనిని అరెస్ట్ చేయడానికి పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు” అని పోలీసులు తెలిపారు.

**పోలీస్ యూనిఫాంలో దందాలు :** ‘రాహుల్ కుమార్ షా స్థానిక యువతకు పోలీస్ యూనిఫాం, లారీ, నకిలీ గుర్తింపు కార్డులు ఇచ్చి, వారితో వాహన తనిఖీలు, మద్యం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దాడులు లాంటి పనులు చేయించాడు. రాహుల్ ఆదేశాల మేరకు వాళ్లు గెరువా ఘాట్?, గాంధీ ఘాట్? వంతెన వద్ద వాహనాలను తనిఖీ చేసేవారు. వాహనదారుల నుంచి రూ.400 వరకు చలాన్ల రూపంలో వసూలు చేసేవారు’ అని స్థానికులు చెబుతున్నారు. “రాహుల్ కుమార్ షా– హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి రూ.400 జరిమానా విధించమని చెప్పేవాడు. అందులో రూ.200 పెట్రోలింగ్ బృందానికి కమిషన్?గా ఇచ్చేవాడు. మిగతా డబ్బును తన వద్దే ఉంచుకుని, ప్రభుత్వ ఖజానాలో జమ చేస్తానని చెప్పేవాడు” అని ఓ బాధితుడు తెలిపాడు.

**స్మగ్లర్ల నుంచి లంచాలు :** ‘రాహుల్ కుమార్ షా– మోహని పంచాయిలోని ‘మధ్య విద్యాలయం బెటౌనా’ను నకిలీ పోలీస్? స్టేషన్?గా మార్చాడు. ఇక్కడ మద్యం అక్రమ రవాణా చేసేవారి నుంచి స్వాధీనం చేసుకున్న మద్యాన్ని, వాహనాలను ఉంచేవాడు. తరువాత లంచాలు తీసుకుని వాటిని మరలా వారికే ఇచ్చేసేవాడు.

రాహుల్ పెట్రోలింగ్ కోసం ఓ సీఎన్?జీ ఆటోను ఉపయోగించేవాడు. దీనితో సాయంత్రం, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేసేవారు. ఆ సీఎన్?జీ ఆటోను నితేశ్ కుమార్? ఒరాన్ అనే వ్యక్తి పోలీసు యూనిఫాం వేసుకుని నడిపేవాడు. అయితే ప్రస్తుతం అతను కూడా పరారీలో ఉన్నాడు’ అని మరో బాధితుడు తెలిపాడు.

**అధికారుల నిర్లక్ష్యం! :** అయితే గత సంవత్సర కాలంగా ఒక వ్యక్తి నకిలీ పోలీస్ స్టేషన్ నడుపుతున్నా, స్థానిక అధికారులు దీనిని గుర్తించకపోవడం వారి నిర్లక్ష్యంపై, అనుమానాస్పద పాత్రపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ముఖ్యంగా స్థానిక ముఖియా శ్యామ్ సుందర్ ఒరాన్?, అతని మేనల్లుడు సినోద్ ఒరాన్?లకు ఈ నకిలీ పోలీస్? స్టేషన్?తో సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఏడాది జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖియా శ్యామ్ సుందర్? ఒరాన్ నకిలీ పోలీసులను, చౌకీదార్లను సత్కరించారు. అంతేకాదు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కనుక ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా ఇదంతా సాధ్యం కాదని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**దర్యాప్తు చేయాల్సిందే! :** బిహార్? మాజీ మంత్రి, ప్రస్తుత కస్బా ఎమ్మెల్యే మహ్మద్? అఫాక్ ఆలం నకిలీ పోలీస్? స్టేషన్ వ్యవహారంపై న్యాయపరమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. వైట్ కాలర్ అధికారుల ప్రమేయంతో ఇదంతా జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

“రాష్ట్రంలో ఇంత పెద్ద మోసం జరుగుతున్నా, పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు. ఈ ప్రభుత్వం నిరుద్యోగాన్ని ప్రోత్సహిస్తోంది. అందుకే విద్యావంతులనైన యువత మోసగాళ్ల బారిన పడిపోతున్నారు” అని ఎమ్మెల్యే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**పరారీలో రాహుల్? :** ‘ప్రస్తుతం నకిలీ పోలీస్? రాహుల్ కుమార్ పరారీలో ఉన్నాడు. అతనిపై ఇప్పటికే కేసు నమోదు చేశాం. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా రాహుల్ కుటుంబ సభ్యులు రెండు రోజుల్లోగా పోలీస్? స్టేషన్?లో హాజరుకావాలని చెప్పాం. అలా చేయకపోతే అటాచ్?మెంట్ చర్యలు తీసుకుంటాం. ఈ నకిలీ ముఠాలో ఇంకా ఎవరెవరు ఉన్నారో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం’ అని కస్బా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అజయ్ కుమార్? అజ్నబీ చెప్పారు.

# శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ కసరత్తు

(మొదటిపేజీ తరువాయి...)

వచ్చిన ముగ్గురికి శాఖలు కేటాయించడమే కాకుండా, ఇప్పుడున్న మంత్రుల శాఖల మార్పులు, చేర్పులు చేసేందుకు కూడా సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలుస్తోంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, సమర్థవంతంగా పని చేయలేని, నిఘా వర్గాల నివేదిక, మంత్రుల పనితీరు, పార్టీ నాయకుల అభిప్రాయాలు తదితర అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గతంలో కేసీఆర్ కేబినెట్‌లో ఎవరికి ఏయే శాఖలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాఖల కేటాయింపు ఎలా ఉంది. కేటాయించిన శాఖల్లో ఆయా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారా లేదా తదితర అంశాలు పరిశీలన చేసి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**ఏఐసీసీ తుదినిర్ణయం తర్వాతే**

అయితే కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు దగ్గర నుంచి ఉన్న మంత్రుల శాఖల మార్పులు – చేర్పులు వరకు ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దగ్గరల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండే అవకాశం ఉండడంతో మార్పులు, చేర్పులు చేయడం ద్వారా నష్టం జరగకుండా కూడా తగు జాగ్రత్త తీసుకుంటారని సమాచారం. సీఎం వద్ద ఎక్కువ శాఖలు ఉండడంతో ఆయన వద్ద నుంచి మూడు, నాలుగు శాఖలు మంత్రులకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతితో రేవంత్ రెడ్డి ఈ రాత్రికి లేదా మంగళవారం ఉదయానికి కానీ స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి...)

నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామునవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.